నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

గురువారం 7 డిసెంబర్ 2023 | THURSDAY, DECEMBER 7, 2023 | WARANGAL HANUMAKONDA | పేజీలు PAGES : 8



పాగాల సంపత్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ

## పాగాల ప్రజానేత

- జడ్పీ చైర్మన్‌గా, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడిగా సంపత్‌రెడ్డి సేవలు
- గులాబీ దళ పతి కేసీఆర్ మనసులో ఉన్న వ్యక్తి
- ప్రజలతో మమేకమైన నాయకుడి మృతి పార్టీకి తీరనిలోటు
- సంపత్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం
- స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో సంతాప సభ.. ఘన నివాళులు
- హాజరైన మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు

8



పగలనక, రాత్రనకా కష్టించిన రైతులకు కన్నీళ్లే మిగిలాయి. పంట చేతికొచ్చే వేళ చెడగొట్టు 'మిగ్‌జాం' తుఫాన్‌తో అంతా తుడిచిపెట్టుకుపోయింది. వరంగల్, హనుమకొండ జిల్లాల్లో వరి, మిర్చి, మక్కజొన్న, పత్తి చేలు నీట మునగగా, పలుచోట్ల కల్లాలను వరద నీరు ముంచెత్తింది. వర్షానికి తడవకుండా వేసిన టార్పాలిన్ షీట్లు, పరదాలు గాలికి కొట్టుకుపోవడంతో ధాన్యంలో నీరు నిలిచింది. కల్లాల్లో వడ్లను ఆరబెడుతున్న రైతులు వాటిని కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చలిగాలులు తోడవడంతో ప్రజలు ఇళ్లలోంచి రావడానికి ఇబ్బంది పడుతున్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 6

- మధ్య పేజీలో

# ఆరుగాలం కష్టం వర్షార్పణం

**తుఫాన్ ప్రభావంతో నీటి మునిగిన పంటలు**

- పలుచోట్ల కల్లాలను ముంచెత్తిన వరద
- అకాల వానతో ఆగమవుతున్న రైతులు
- చల్లని గాలులతో వణుకు మొదలు
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచనలు

*నేలవాలిన వరి, మిర్చి, మక్కజొన్న, పత్తి చేలు*



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

## అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిద్దాం

- అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్
- పాగాల మృతి బీఆర్‌ఎస్‌కు తీరని లోటు
- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి

8



నర్సంపేట రూరల్ : భాంజీపేటలో వర్షానికి నేలవాలిన వరి పంట



ఖానాపురం : కొత్తూరులో మిర్చి చేనులో నిలిచిన నీరు